జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
02 బుధవారం, సెప్టెంబర్ 2026 పేజీలు:12







## ఖైదీలకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి




02లో

- జైలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నిహారిక

# 603 కోట్లతో యూజీడీ పనులు..




- - మూడేళ్లలో మహబూబ్‌నగర్ నగరమంతా పూర్తి
- - 9 డివిజన్లలో నేడు భూమిపూజ..
- - తాగునీరు, విద్య ఆరోగ్యానికి ప్రాధాన్యం : ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహబూబ్‌నగర్ నగర సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నగర ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ నిర్మిస్తున్నామని తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా నగరంలోని 9 డివిజన్లలో యూజీడీ పనులకు భూమిపూజ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విడతల వారీగా మిగిలిన ప్రాంతాల్లోనూ పనులు చేపట్టి, మూడేళ్లలో నగరమంతా యూజీడీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మురుగునీటిని శుద్ధి చేయకుండా బయటకు విడుదల చేయకుండా ఎస్‌టీపీలు ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మిగతా 9 లో

మొదటిపేజీ తరువాయి

# ఖైదీలకు మెనూ పకారం భోజనం ఇవ్వాలి

## -జైలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

## - న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నిహారిక

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నిహారిక మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సబ్ జైల్ ను సందర్శించి ఖైదీలతో మాట్లాడి వారికి కల్పిస్తున్న వసతులను,సమస్యలను విని,ఎవరైన న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేకుంటే వారికి మా సంస్థ తరఫున ప్రభుత్వ న్యాయవాదిని ఉచితంగా నియమిస్తామని అన్నారు.అనంతరం వంట శాలలను,ఆహార పదార్థాలను, వంట సరుకులను పరిశీలించి,ఆహార పదార్థాలను రుచి చూసి ఖైదీ లకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పరిసరాలను పరిశీలించి జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో  డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పవన శేష సాయి,భవాని బాయి,జైలు సిబ్బంది పాల్గొన్నారు.




# దాడిచేసిన వారిని వదిలేసి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడినే అరెస్ట్ చేయడమా?

## కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ఇదే నిదర్శనం: భండారి శాంతికుమార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి బ్యూరో ):**



నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డా. వర్షిత్ రెడ్డి నివాసంపై దాడి చేసి, ఆయన కుటుంబ సభ్యులపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును గృహ నిర్బంధం చేసి అనంతరం అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భండారి శాంతికుమార్ ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి ప్రతిపక్షాన్ని అణచివేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. దాడికి పాల్పడిన వారిని స్వేచ్ఛగా తిరగనిస్తూ, బాధితుల పక్షాన నిలిచిన నాయకుడిని అరెస్ట్ చేయడం ఏ విధమైన ప్రజాపాలన అని ప్రశ్నించారు. చట్టంపై ప్రభుత్వానికి నిజంగా గౌరవం ఉంటే నల్గొండ ఘటనలో దాడికి పాల్పడిన వారిని ముందుగా అరెస్ట్ చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శాంతికుమార్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై పోలీసు వ్యవస్థను ప్రయోగించడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అరెస్టులు, గృహ నిర్బంధాలు, బెదిరింపులతో బీజేపీ గొంతును నొక్కేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తే అది భ్రమేనని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న నిర్బంధాలను వెంటనే నిలిపివేసి, నల్గొండ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల హక్కులు, న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని భండారి శాంతికుమార్ స్పష్టం చేశారు.

# నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

## - పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

నూతన పెన్షన్ విధానం అమలు పరచబడిన తేదీ మొదటి సెప్టెంబర్ దినాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ మంగళవారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జి ధరించి విశ్రాంత ఉద్యోగులు నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ దేశంలో 1 జనవరి 2004 న నూతన పెన్షన్ విధానం అమలుపరచడం జరిగిందని దానిని అనుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 01 సెప్టెంబర్ 2004 నుంచి నూతన పింఛన్ విధానాన్ని అమలు అయిందని దానికి అనుగుణంగా ప్రభుత్వ ఉత్తర్వులు 653/654 ద్వారా మార్గదర్శకాలు విడుదల చేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలుపరిచారని,నూతన పెన్షన్ విధానం వలన ఉద్యోగస్తులు ఉద్యోగ జీవిత అనంతరం పెన్షన్ లేక చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వస్తుందని ఉద్యోగానంతర జీవితంలో పెన్షన్ ప్రాముఖ్యత కలిగి ఉంటుందని ప్రభుత్వాన్ని కోరుతూ పాత పెన్షన్ విధానమే ఉద్యోగానంతర జీవితానికి ఎంతో అవసరమని వెంటనే పెన్షన్ రాని కొత్త పెన్షన్ పద్ధతిని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తమ నిరసన తెలిపారు.కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటశెట్టి,బాలస్వామి,కోటేశ్వర్,పోల శ్రీనివాసులు,వీరయ్య శెట్టి,వీరేశలింగం,బసవయ్య పాల్గొన్నారు.



# ఒంటరి మహిళ పిల్లలకు విద్య సామగ్రి పంపిణీ మూడవ వర్ధంతి జ్ఞాపకార్థం

**కృష్ణా సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

బి.టి.యం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. బి. తిమ్మయ్య తల్లి కీవశేవ శ్రీమతి భీషంబ్లీ బీరమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా, తల్లి పవిత్ర స్మృతికి నివాళిగా ఉమ్మడి కృష్ణా, మాగనూరు, మక్తల్ నియోజకవర్గాల పరిధిలోని వడ్వాట్, నేడగం, గూడెబల్లూర్, హిందూపూర్, కున్సీ, మాధ్వార్, మల్లేపల్లి, అమ్మపల్లి, మాగనూర్ మక్తల్ తదితర గ్రామాలకు చెందిన భర్తను కోల్పోయిన ఒంటరి మహిళల పిల్లలకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు మరియు ఇతర విద్యా సామగ్రిని అందజేయడం జరిగింది. పిల్లల విద్యకు తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం వారి భవిష్యత్తుకు ఉపయోగపడాలని బి టి యం సేవ ఫౌండేషన్ నిర్వహించారు



# జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కేజీబీవీ నర్వ

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదాన

## విద్యార్థినులను, పీఈటీ త్రివేణిని అభినందించిన జిల్లా కలెక్టర్.

**నర్వ సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ– జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'బేటీ బచావో – బేటీ పడావో' (బి బి బి పి) పథకం కింద ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలల బాలికల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా కబడ్డీ పోటీలలో కేజీబీవీ నర్వ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరి ప్రథమ స్థానంలో గెలుపొంది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం జరిగింది జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో కబడ్డీ విభాగంలో కేజీబీవీ నర్వ విద్యార్థినులు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి జిల్లా స్థాయిలో ప్రథమ (మొదటి) స్థానం కైవసం చేసుకున్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నారాయణపేటలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ట్రోఫీ, మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థినులు రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థినులను, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పి ఈ టి త్రివేణి ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

**పాఠశాల ప్రత్యేక అధికారి మరియు ఉపాధ్యాయుల హర్షం:**

జిల్లా స్థాయిలో కబడ్డీ ఛాంపియన్‌గా నిలిచి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థినులను, వారి వెనుక ఉండి నడిపించిన పీఈటీ త్రివేణిని కేజీబీవీ నర్వ ప్రత్యేక అధికారి శిరీష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కూడా రాణించి పాఠశాలకు, జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.




# నర్వ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా పాతర్ చెడు బై ని ఆశప్ప

**నర్వ సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి**



నారాయణపేట జిల్లా నర్వ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం నర్వ ఎస్సీ కమ్యూనిటీ భవనములో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా పాత్రచేడు గ్రామానికి చెందిన బైని ఆ చెప్పను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ అధ్యక్షులు గుడిస వెంకటయ్య అధ్యక్షతనతో జరిగింది, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈయన సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులుగా, ఎం పాండురంగయ్య ఉపాధ్యక్షులుగా దండు రామాంజనేయులు, చిన్న శంకర్, ప్రధాన కార్యదర్శి పసుల రాజు, కట్ట నరసింహులు, కోశాధికారిగా పుత్రసేన, కార్యదర్శిగా పెద్దింటి శ్రీనివాసులు, దండు నరేందర్, ఎం భాస్కర్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఎన్నికైన నూతన అధ్యక్ష ఉపాధ్యాయులు కార్యవర్గానికి, మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దండు అయ్యప్ప శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పూడి తేజ హనుమంతు, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులూ కృష్ణయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు,



# పౌష్టికాహారమే తల్లీబిడ్డల ఆరోగ్యానికి శ్రీరామరక్ష!

## గర్భిణీలు, చిన్నారులకు బాలామృతంగుడ్ల పంపిణీ

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:**

విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ గర్భిణీలు ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని, చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకుని తల్లులు,చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు,చిన్నారులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నిస్తే కేసులా?..

# రాహుల్‌పై ఎఫ్ఐఆర్‌కు నిరసన

- అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ భారీ నిరసన
- ఎఫ్ఐఆర్‌ను బేషరతుగా ఉపసంహరించుకోవాలి: డిసిసి చీఫ్ శివసేనారెడ్డి
- ప్రతిపక్ష గొంతును అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: ఎమ్మెల్యే మేఘారెడ్డి




**వనపర్తి, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ, అసహన వైఖరికి నిదర్శనమని వనపర్తి డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి విమర్శించారు. రాహుల్‌గాంధీపై ఉత్తరాఖండ్‌లో నమోదు చేసిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీపై నమోదైన కేసుకు నిరసనగా మంగళవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ చీఫ్ శివసేనారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరయ్యారు.

### ప్రశ్నిస్తే కేసులు పెడతారా?

ప్రజల సమస్యలపై ప్రశ్నించినందుకు ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడతారా? అని బీజేపీ ప్రభుత్వాన్ని డిసిసి చీఫ్ శివసేనారెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం రాజకీయ కక్షసాధింపు చర్యగా కనిపిస్తోందని ఆరోపించారు. సామాజిక వివక్ష, అంటరానితనం, సమానత్వం, రాజ్యాంగ హక్కుల వంటి అంశాలపై ప్రశ్నించడం నేరం కాదన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం.. ఘటనపై ప్రశ్నించిన రాహుల్‌గాంధీపైనే కేసు నమోదు చేయడం ఏమిటని నిలదీశారు. అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్షాన్ని రాజకీయ శత్రువుగా కాకుండా ప్రజాస్వామ్యంలో కీలక భాగస్వామిగా చూడాలని సూచించారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఎఫ్ఐఆర్‌లు, బెదిరింపులతో రాహుల్‌గాంధీ గొంతును అణచలేరని, కాంగ్రెస్ ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వివాదానికి సంబంధించిన అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. గ్రామ, మండల, జిల్లా కేంద్రాల్లో దళితులకు జరుగుతున్న అవమానాలపై దళిత సామాజిక వర్గాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

### 'మోదీ దేశానికి చేసిందేమీ లేదు'

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించిన వారిపై పార్లమెంట్ సాక్షిగా చర్యలు తీసుకోవాలని ప్రశ్నిస్తే, ప్రశ్నించే వారిపైనే అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని ఎమ్మెల్యే మేఘారెడ్డి విమర్శించారు. రాముడి పేరు, అక్షింతల పేరుతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేసిందని ఆరోపించారు. రెండు సిలిండర్లపై నడుస్తున్న బీజేపీ ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేసే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని గుర్తు చేశారు. నరేంద్ర మోదీ దేశానికి చేసిందేమీ లేదని, ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకే బీజేపీ పరిమితమైందని ఆయన ఆరోపించారు. రాహుల్‌గాంధీని దేశ ప్రధానమంత్రిని చేసేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, చీర్ల జనార్దన్, సాగర్, మున్సిపల్ చైర్మన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, కౌన్సిలర్లు ధనలక్ష్మి, విజయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆదిత్యతో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పెద్దమారూర్ లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

## - ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా యం శివ మాదిగ,ఏకగ్రీవ ఎన్నిక

## - అధికార ప్రతినిధి: సులిగిరి చిరంజీవి మాదిగ





**చిన్నంబావి సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా చిన్నంబావి మండల నూతన అధ్యక్షులు కేతపగ.గోపాల్ ఆధ్వర్యంలో పెద్దమారూర్ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గత కొంతకాలంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ పూర్తిస్థాయి గ్రామ కమిటీ లేకపోవడంతో కార్యకలాపాలు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని నాయకులు తెలిపారు. గ్రామంలో కమిటీని పునర్నిర్మించి,ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.గ్రామంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక జరిగింది. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసి, ప్రజా సమస్యలపై సంఘటితంగా పోరాటాలు నిర్వహించాలని.నాయకులు పిలుపునిచ్చారు. నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మొలకలపల్లి శివ మాదిగ, అధికార ప్రతినిధిగా సులిగిరి చిరంజీవి మాదిగ, ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులు:డి నరేష్ మాదిగ, ఉపాధ్యక్షులు: పి రాముడు మాదిగ.కోశాధికారి:కార్యదర్శులు కే. రవి మాదిగ, కే. కిరణ్ కుమార్ మాదిగ, సహాయ కార్యదర్శులు: కేతపగ కాశీం మాదిగ, కేతపాగ సాములయ్య మాదిగ,పి.చిన్న కురుమయ్య మాదిగ, నూతన కమిటీ సభ్యులు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.తెలంగాణలో గ్రామస్థాయి నుంచి బలమైన సంస్థాగత నిర్మాణం చేపట్టడంలో భాగంగా పెద్దమారూర్ లో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలపై అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్ష

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి బ్యూరో ):**






జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రతతో పాటు విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హాస్టల్ సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యాబోధన, భద్రతా చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.వసతి గృహాలు, పాఠశాలల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, పొదలను తొలగించి పాములు, విషపురుగులు సంచరించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై వెంటనే స్పందించి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీల్లో సుమారు 25 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధికారులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు వారానికి ఒకసారి మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్లిప్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచాలని తెలిపారు. ముఖ్యంగా ఆంగ్ల భాషపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ ఆంగ్ల పాఠాలు ప్రారంభించే ముందు 10 నుంచి 15 నిమిషాల పాటు ప్రాథమిక వ్యాకరణ అంశాలను బోధించాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు నెలకు ఒకసారి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

బాలికల వసతి గృహాల్లో పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, భద్రత అంశాలపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అధికారులు కనీసం 15 రోజులకు ఒకసారి తమ పరిధిలోని వసతి గృహాలు, పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి బస చేసి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని మధుసూదన్ నాయక్ సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును అధికారులపై నమ్మకంతో అప్పగిస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి సునీత, బీసీ సంక్షేమ అభివృద్ధి సంస్థ అధికారి విష్ణు నందన్, జీసీడీవో ఆశ్ర ఖాద్రి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల జాతీయ రహదారి పరిశుభ్రతపై అధికారులపై అదనపు కలెక్టర్ ఫోకస్



- జడ్చర్లలో పరిశుభ్రత పనులకు వేగం.. రెండు రోజుల్లో పూర్తి చేయాలి

**జడ్చర్ల, సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి వెంట కొనసాగుతున్న పరిశుభ్రత, సుందరీకరణ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం పరిశీలించారు. జాతీయ రహదారి వెంట చేపడుతున్న శుభ్రత పనులతో పాటు రహదారి మధ్యలోని మీడియన్‌లో మొక్కల పెంపకం, బారికేడింగ్, గడ్డి, పిచ్చిమొక్కల తొలగింపు తదితర పనులను ఆయన పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా, సుందరంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.జాతీయ రహదారి వెంట గుర్తించిన శుభ్రత, మొక్కల పెంపకం, బారికేడింగ్, గడ్డి తొలగింపు తదితర అన్ని పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# 25 ఏళ్ల నిజాయితీ సేవకు ఘన సత్కారం

- బిట్స్ పిలాని దుబాయ్ క్యాంపస్‌లో చాంద్ భాషకు అరుదైన గౌరవం

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 01**

:జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రానికి చెందిన చాంద్ భాష దుబాయ్‌లోని బిట్స్ పిలాని క్యాంపస్‌లో 25 సంవత్సరాల పాటు నీతి,నిజాయితీ,అంకితభావంతో సేవలందించి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. రాజోలి గ్రామ స్నేహితులు బంధువులు మాట్లాడుతూ,చాంద్ భాష 1999లో బిట్స్ పిలాని దుబాయ్ క్యాంపస్‌లో తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 2025-26 నాటికి సంస్థలో 25 సంవత్సరాల సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా కంపెనీ యాజమాన్యం ఆయనను ఘనంగా సత్కరించి ప్రత్యేక అవార్డును అందజేసింది. ఒకే సంస్థలో ఇన్నేళ్లపాటు నిబద్ధతతో,నిజాయితీగా సేవలందించి అవార్డు అందుకోవడం తమకు ఎంతో గర్వకారణమని కుటుంబ సభ్యులు,స్నేహితులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చాంద్ భాష సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని వారు కొనియాడారు. రాజోలి మండలం,జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన వ్యక్తి దుబాయ్‌లో 25 ఏళ్ల సేవకు గుర్తింపుగా అవార్డు అందుకోవడం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.





# చిన్నారులకు టీకాలు వందశాతం అందించాలి డీఎంహెచ్ఓ డా. శ్రీనివాసులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి బ్యూరో ):**

చిన్నారులకు నిర్దేశిత సమయాల్లో వ్యాధినిరోధక టీకాలను వందశాతం అందించి, ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రతి నెల మొదటి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో నిర్వహించే ఆశా డే కార్యక్రమంలో భాగంగా నవాబ్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి సమీక్షించారు. ఈ నెలలో ప్రధాన అవగాహన అంశంగా చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలపై చర్చించారు. పుట్టినప్పటి నుంచి 16 సంవత్సరాల వయస్సు వరకు ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పిల్లలకు అన్ని టీకాలు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీకాల ద్వారా చిన్నారుల్లో ప్రాణాంతక వ్యాధులను నివారించడంతో పాటు శిశు మరణాలను తగ్గించి ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించవచ్చని తెలిపారు.అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, పొగాకు, డ్రగ్స్ వంటి వ్యసనాల కారణంగా 30 ఏళ్లు పైబడిన వారిలో అధిక రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. వీటిని ముందుగానే గుర్తించి పరీక్షలు, చికిత్స అందించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీలోని ల్యాబ్, ఫార్మసీ, వ్యాక్సిన్ నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డా. శ్రావణ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు, నర్సింహా, డీపీవో సీతారామ్ గౌడ్, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలి

- నల్ల బ్యాడ్జీలు ధరించి రెవెన్యూ ఉద్యోగుల నిరసన

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 01:**

జోగులాంబ గద్వాల జిల్లాలో రాష్ట్ర టీజీఈజేఏసీ పిలుపు మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటిక్యాల మండలం ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేసి.రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు.రాష్ట్ర టీజీఈజేఏసీ చేపడుతున్న ఉద్యమానికి సంఘీభావంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యోగులు తెలిపారు.





# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రుణాల బాధ్యత మంత్రిదే!

- బ్యాంకుల చుట్టూ పేదలను తిప్పడం సరికాదు
- బొల్లి కురుమయ్య బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు
- అధికారంలో ఉండి సమస్యను ప్రజలపై నెట్టడం ఎందుకు?
- బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి రుణాలు ఇప్పించాలి

చిన్నంబావి, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పడం సిగ్గుచేటని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య తీవ్రంగా విమర్శించారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, లబ్ధిదారులే బ్యాంకుల చుట్టూ తిరిగి రుణాలు తెచ్చుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. "అధికారం మీ చేతుల్లోనే ఉంది.. ఆదేశాలు ఎందుకు ఇవ్వరు?" మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక్క ఆదేశంతో సంబంధిత బ్యాంకు మేనేజర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చి, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు చేయడం లేదని బొల్లి కురుమయ్య అన్నారు. పేదలపై భారం మోపడం సరికాదు



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన సమయంలో.. బ్యాంకు రుణాలు తెచ్చుకోవాలని చెప్పడం ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారా? అని ప్రశ్నించారు. మాటలు చెప్పడం కాకుండా ఆచరణలో పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. బ్యాంకర్లతో తక్షణ సమావేశం ఏర్పాటు చేయాలిఅర్హులైన ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడికి బ్యాంకు రుణాలు అందేలా మంత్రి తక్షణమే బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని బొల్లి కురుమయ్య డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు పోరాటం "అధికారం చేతుల్లో ఉన్నప్పుడు సమస్యను పరిష్కరించకుండా ప్రజలపై బాధ్యత నెట్టడం ఎందుకు? మభ్యపెట్టే మాటలు కాకుండా చేతల్లో చూపించాలి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ పార్టీ ప్రజల తరపున పోరాడుతుంది" అని బొల్లి కురుమయ్య స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో హామీల అమలు శూన్యం

## ప్రజల కోసం బీఆర్ఎస్ పోరాటం

- వెయ్యి రోజుల పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపణ

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి బ్యూరో )

: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్ల పెంపు వంటి అంశాలతో పాటు ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని అన్నారు. ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, లేదంటే అమలులో ఉన్న పథకాలను కూడా ప్రభుత్వం నిలిపివేసే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. నిరసన కార్యక్రమాలను సమిష్టిగా విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఆంజనేయులు, రహమాన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మాజీ జడ్పీటీసీ నరేందర్, సింగిల్ విండో చైర్మన్లు రాజేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, హన్వాడ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, మహబూబ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డితో పాటు సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఇసుక టిప్పర్ పట్టివేత..

మాగనూర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ను మాగనూరు పోలీసులు పట్టుకున్నారు, అమ్మపల్లె గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టుబడ్డట్లు ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు. టిప్పర్ డ్రైవర్ గుడెబల్లూర్ గ్రామానికి చెందిన దండు నరసింహ గుర్తించినట్టు చెప్పారు. టిప్పర్ను మాగనూరు పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు.



# తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## బీజేవైఎం మండల అధ్యక్షుడు భరత్ కుమార్

మాగనూర్, సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై జరిగిన దాడిని భారతీయ జనతా యువమోర్చా (దీజీవీ) మాగనూరు మండల అధ్యక్షుడు భరత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ శ్రేణులే ఈ దాడికి పాల్పడ్డారని, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమే ఇదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా అభివృద్ధిని విస్మరించి, దాడులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడాన్ని తప్పుబట్టారు. రాజకీయ దాడులను తక్షణమే ఆపకపోతే, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజా హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష కార్యాలయాలకే రక్షణ లేకపోతే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఏంటని ప్రశ్నించాడు.



# వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలి: ఎస్పీ టి.శ్రీనివాసరావు

## - మహిళల భద్రతకు షీ టీమ్స్ నిరంతర నిఘా

**గద్వాల సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిలు లేదా ఇతరుల వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సూచించారు.మహిళల రక్షణ కోసం జిల్లాలో షీ టీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదు అందిన వెంటనే నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.పాఠశాలలు, కళాశాలల్లో ర్యాగింగ్,ఈవ్‌టీజింగ్,పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు,బాలికలపై లైంగిక వేధింపులు వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు వెంటనే షీ టీమ్స్‌ను సంప్రదించాలని సూచించారు.

**ఆగస్టులో 10 అవగాహన కార్యక్రమాలు**

జిల్లా వ్యాప్తంగా ఆగస్టు నెలలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో 10 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,మహిళలు,యువతులు,బాలికలకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించినట్లు ఎస్పీ తెలిపారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్,వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫొటోలు,వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**16 పెట్టీ కేసులు నమోదు**

ఆగస్టు నెలలో జిల్లాలో షీ టీమ్స్‌కు రెండు ఫిర్యాదులు అందగా,వాటిపై చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.అలాగే ఆకతాయిలపై 16 పెట్టీ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.జిల్లాలోని 85 హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,15 మంది పోకిరీలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు.వారి కుటుంబ సభ్యుల సమక్షంలో 17 కౌన్సెలింగ్‌లు నిర్వహించినట్లు వెల్లడించారు.మహిళలు,యువతులు, బాలికలను వేధించే వారిపై షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతున్నాయని,ఎవరైనా మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.నేరుగా పోలీసులను సంప్రదించలేని వారు 8712670312 నంబర్‌కు లేదా డయల్ 112కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు.సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.ఒంటరిగా ప్రయాణించే మహిళలు టి - సేఫ్ యాప్ను వినియోగించుకోవాలని,ప్రయాణ సమయంలో భద్రతకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్పీ సూచించారు.“మహిళల భద్రతకు గద్వాల్ పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారు.మహిళలను వేధించే వారిపై చట్ట



# ఉద్యోగికి రిటైర్ అయిన వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి

## - జిల్లా చైర్మన్ బావండ్ల వెంకటేష్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు,మంగళ వారం టీజీ ఈజె ఎసి ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతంగా నిర్వహించారు.నాగర్ కర్నూల్ ఐడిఓసి కార్యాలయం ముందు జె.ఎ.సి నాయకులు పాల్గొని సి.పి.ఎస్ రద్దుచేసి,ఓ.పి.ఎస్ అమలు చేయాలని,ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రెండో పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న 6డి.ఏ.లనుల వెంటనే విడుదల చేసి, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను అమలు చేయాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపి అనంతరం జిల్లాచైర్మన్ భావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టీ.జీ.ఈ.జె.ఎ.సి.అడిశ్నల్ సెక్రటరి శ్రీధర్ శర్మ,కో-చైర్మన్ మధుసూదన్ రెడ్డి,జేఏసీ కోశాధికారి షర్ఫుద్దీన్,గోదరాజు, యార బాలరాజు, ఎస్.టి.ఓ.రాజు గౌడ్,సయ్యద్ నసీరుద్దీన్, దత్తాత్రేయ రావు,కోట్ర బాలాజీ,మలిపెద్ది సురేష్ కుమార్, స్కైలాబ్,చెన్న కేశవులు,కరీముల్లా,శివ,రత్నమ్మ, అరుణ, అలివేలు,శోభారాణి,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# మహిళలు, బాలికల భద్రతపై షీ టీమ్స్ ప్రత్యేక నిఘా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి బ్యూరో ):**




మహిళలు, బాలికలు, విద్యార్థినుల భద్రతకు షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ జానకి, తెలిపారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో సివిల్ దుస్తుల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టు నెలలో షీ టీమ్స్‌కు 20 ఫిర్యాదులు అందగా, 18 మందికి కౌన్సెలింగ్, 17 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకుని, 3 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా 35 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 70 హాట్‌స్పాట్ ప్రాంతాల్లో నిఘా కొనసాగించారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, గుడ్‌టచ్‌బ్యాడ్‌టచ్, స్వీయ రక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలను ఎవరైనా వేధించినా, అవహేళనగా మాట్లాడినా లేదా వెంబడించినా వెంటనే షీ టీమ్ 8712659365 లేదా డయల్100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థపై నిఘా:**

మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బాలల అక్రమ దత్తత, మహిళలుబాలికలపై నేరాల నివారణకు ఏ హెచ్ టి యు బృందం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోంది. ఆగస్టులో ఏ హెచ్ టి యు , సురక్ష పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో 18 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మైనర్ పిల్లలను పనిలో పెట్టుకోవడం, పిల్లలను అమ్మడంకొనడం లేదా అక్రమ దత్తతకు మధ్యవర్తిత్వం చేయడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. పిల్లలను దత్తత తీసుకునేవారు ప్రభుత్వం నిర్దేశించిన సి ఏ ఆర్ ఏ విధానం ద్వారానే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈ అంశాలపై సమాచారం లేదా ఫిర్యాదుల కోసం డయల్100, ఏ హెచ్ టి యు 8712680066 లేదా చైల్డ్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని, సమాచారదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# 603 కోట్లతో యూజీడీ పనులు

## - మూడేళ్లలో మహబూబ్‌నగర్ నగరమంతా పూర్తి

## - 9 డివిజన్లలో నేడు భూమిపూజ.. తాగునీరు, విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యం : ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ నగర సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నగర ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ₹603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ నిర్మిస్తున్నామని తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా నగరంలోని 9 డివిజన్లలో యూజీడీ పనులకు భూమిపూజ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విడతల వారీగా మిగిలిన ప్రాంతాల్లోనూ పనులు చేపట్టి, మూడేళ్లలో నగరమంతా యూజీడీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మురుగునీటిని శుద్ధి చేయకుండా బయటకు విడుదల చేయకుండా ఎస్‌టీపీలు ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**తాగునీటి వసతుల బలోపేతం:**

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేస్తున్నామని యెన్నం తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20 మిలియన్ లీటర్ల సామర్థ్యానికి అదనంగా 18 మిలియన్ లీటర్ల సామర్థ్యం పెంచుతూ 14 రిజర్వాయర్ల నిర్మాణానికి అనుమతులు లభించాయని, ఇప్పటికే 11 రిజర్వాయర్లకు శంకుస్థాపన పూర్తయిందని వెల్లడించారు.మొదటి దశలో ₹200 కోట్లతో ఐఐఐటీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ముడా నిధులతో ₹1.50 కోట్లతో ట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

**పిల్లల విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం:**

నగరాభివృద్ధి కేవలం మౌలిక వసతుల నిర్మాణంతో పూర్తికాదని, ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కూడా అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పిల్లల విద్య, ఆరోగ్యం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాది 35 మంది విద్యా వాలంటీర్లు 30 పాఠశాలల్లో పనిచేసి మంచి ఫలితాలు సాధించారని, ఈసారి ఆ స్ఫూర్తితో 100 మంది



విద్యా వాలంటీర్లను నియమించినట్లు వెల్లడించారు. బలహీన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పించి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. “నాయకుడు ఎన్నికల కోసం మాత్రమే ఆలోచించే వ్యక్తి కాదు.. నగర భవిష్యత్తు, రాబోయే తరాల కోసం ఆలోచించే వ్యక్తే నిజమైన ప్రజానాయకుడు” అని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తనకు పదవుల కంటే మహబూబ్‌నగర్ అభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వం

## - బిజెపి కు హటావో - దేశ్ కో బచావో

## - ప్రశ్నించిన వారిపై కేసులు చేస్తారా

## - పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వ తమ వైఖరి మార్చుకోవాలని ఏఐసీసీ నేత రాహుల్ గాంధీపై అక్రమంగా కేసులు నమోదు చేయడం దారుణమని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,అచంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి మాట్లాడు 12 సంవత్సరాల మోడీ పాలనలో దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగడంలేదని అనేక ఉద్యమాలు ప్రారంభమైన తరుణంలో జీర్ణించుకోలేక విద్యార్థులకు అండగా నిలిచి ధైర్యం నింపేందుకు వెళ్లిన రాహుల్ గాంధీపై ఉత్తర్ ప్రదేశ్ లో బిజెపి అనుబంధ సంస్థల నాయకుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారని అక్రమ కేసులపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ దేశంలో దళితులు రాజకీయాలు చేయొద్దా ఈ దేశంలో వారికి జీవించేహక్కు లేదా అని ప్రధాని నరేంద్ర మోడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుల వ్యవస్థలను ప్రేరేపిస్తూ రాజకీయాలు చేస్తున్నారనిప్రజాస్వామ్య ఉద్యమాలకు ప్రధాని నరేంద్ర మోడీ కళ్ళు బేషరతుగా దళితులకు, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని,దేశంలో అప్రజా స్వామ్యం కొనసాగుతుందని బిజెపి,ఆర్ఎస్ఎస్ కుల రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రమణారావు,మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్,పట్టణ ధ్యక్షులు జక్కరాజ్ కుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్,ఎస్సీ సెల్ ధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్, ఎస్సీ-ఎస్టీ ఫోరం నాయకులు జెట్టి ధర్మరాజు,కాంగ్రెస్ నాయకులు పొడుగు శ్రీనివాసులు,ఖాదర్,క్రాంతి కుమార్,కౌన్సి లర్లు,నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తిలో రాజకీయ వేడి..

# కాంగ్రెస్ కార్యాలయానికి బీజేపీ ముట్టడి!

- బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి నిరసనగా వనపర్తిలో ఆందోళన

- శాంతియుత నిరసనకారుల అరెస్టు అన్యాయం: బీజేపీ నేతల ఆరోపణ

**వనపర్తి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**
హైదరాబాద్‌లోని తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడ్డారంటూ నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాజకీయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేస్తోందని ఆరోపించారు. రాజకీయ విభేదాలను చర్చలు, వాదోపవాదాల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప హింస, దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, దాడిని అడ్డుకోవడంలో విఫలమయ్యారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల భద్రత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు, ఇంటెలిజెన్స్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి వనపర్తి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శాంతియుత నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులు, నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం ఏకపక్ష వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్ని రాజకీయ పార్టీలకు సమాన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ఒక న్యాయం.. ప్రతిపక్షాలకు మరో న్యాయమా? అని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును ప్రభుత్వం, పోలీసులు గౌరవించాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కార్యాలయాలపై భౌతిక దాడులకు పాల్పడితే ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, కల్పన, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు అలివేల, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాసులు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అరవింద్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, కంటెస్టెంట్ కౌన్సిలర్లు గోపీనాథ్, కంచరవి, తిరుపతయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, మోహన్‌సాగర్, పట్టణ ఇన్‌చార్జి చిన్నరాయుడు, యువమోర్చా నాయకులు నవీన్, చింతకాయల శివ, చందు, కడమంచి శివ, వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# గద్వాల ఎల్ఐసీ బ్రాంచ్‌లో ఘనంగా 70వ సంస్థాపక దినోత్సవం

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 01:**

ఎల్ఐసీ 70వ,సంస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గద్వాల ఎల్ఐసీ బ్రాంచ్ ఆవరణలో వేడుకలు ఘనంగానిర్వహించారు.బ్రాంచ్ ఎస్‌బీఎం శ్రీ కులశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ,ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనే లక్ష్యంతో 1956 సెప్టెంబర్ 1న ఎల్ఐసీ జాతీయం చేయబడిందన్నారు.గత 70 ఏళు ్లగా దేశ ఆర్థిక అభివృద్ధిలో ఎల్ఐసీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రైవేట్ బీమా సంస్థలతో పోటీ పడుతూ నేటికీ దేశంలో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోందన్నారు.కార్యక్రమంలో అధికారులు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు,ఎల్ఐసీ ఉద్యోగులు,ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆనంద్,మురళి,బసవేశ్వర్,మల్లికార్జున్ గౌడ్,రజాక్ తదితరులు మాట్లాడారు.





# అడుక్కుంటే అక్కులు అసాధ్యం పోరాడితేనే అవి సాధ్యం ఉద్యోగుల నిరసన కార్యక్రమంలో

**నర్వ సెప్టెంబరు 1 ప్రజా జ్యోతి**

: తెలంగాణ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ ఉద్యోగులు,గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయులు,కార్మికులు మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్–1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నర్వ మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు మంగళవారం పోస్టర్ ద్వారా పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు.సీపీఎస్ రద్దు – ఓపీఎస్ అమలు.కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్) అమలు చేయాలని కోరుతూ ఈ నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2వ (పీఆర్సీ) అమలు చేయాలి.పెండింగ్‌లో ఉన్న 6 డీఏ లను వెంటనే విడుదల చేయాలి.రూ.10,000 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించాలి.నూతన ఈహెచ్ఎస్ ను పటిష్టంగా అమలు చేయాలి.ఇతర డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.“అడుక్కుంటే హక్కులు అసాధ్యం – పోరాడితేనే అవి సాధ్యం“ అనే నినాదంతో ఉద్యోగులు,ఉపాధ్యాయులు అందరూ ఈ ఆందోళనలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ కోరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్,ఎంపీవో రాఘవేంద్రర్,అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు,



# గోపాల్ దీన్నే గ్రామంలో బోనాల జాతర భక్తజన సందడి

**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:**

మండల పరిధిలోని గోపాల్‌దిన్నె గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ భక్తి శ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకోవడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. డప్పు వాయిద్యాలు,భక్తి నినాదాలు, సంప్రదాయ వేడుకలతో గోపాల్‌దిన్నె గ్రామం పండుగ శోభను సంతరించుకుంది. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామ వార్డు సభ్యులు, యువతీ యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పెన్షన్ విద్రోహ దినం

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 01 ( ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ పంచాయతీ కార్యదర్శులు,ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓ.పి.ఎస్ ను అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డి,.సీనియర్ అసిస్టెంట్,సిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు మద్దిలేటి,దేవేందర్,స్వప్నప్రియ,కళ్యాణి,సునీతరెడ్డి,బాల మణి,సంధ్యారెడ్డి,సునీతరెడ్డి,శిరీష,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.




# మహమ్మదాబాద్ బాలుర ఉన్నత పాఠశాల లో క్విజ్ పోటీలు

## “భారతీయ కళలు, సంస్కృతి, వారసత్వ సంస్థ “ఆధ్వర్యంలో మండల స్థాయిలో పోటీలు

**మహమ్మదాబాద్ ఆగస్టు 01(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండల కేంద్రం లో ని బాలుర ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మండల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి పాల్గొని పలు సూచనలు చేశారు.విద్యార్థుల్లో జాతీయతాభావం,సంస్కృతి,వారాసత్వం గురించి తెలుసుకొని వాటి పై అవగాహన పెంచుకోవాలని పాత పద్ధతుల్లో నిర్మించిన కోటలు భవనాలు, చెరువులను మరియు పురాతన వస్తువులు ఆధునిక సాంకేతికత తో పునరిద్దరించే భాధ్యత మన అందరిదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎం ఈ ఓ తోరాజు నాయక్ తో పాటు పాటు ×చీూజఒ మహబూబ్నగర్ చాప్టర్ నిర్వాహకులు రమేష్ చందర్,యతిరాజు చారి,వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

